క్లుప్తంగా

పార్టీ కేడర్, ఓటర్లకు కృతజ్ఞతలు



జనగామ: పార్లమెంట్ ఎన్నికల్లో అహర్నిశలు పని చేసిన కాంగ్రెస్ పార్టీ కేడర్, ఓటర్లకు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రికార్డు స్థాయిలో పోలింగ్ నమోదు అయ్యేందుకు ముందుకు వచ్చిన ఓటర్లకు ప్రత్యేక అభినందలు తెలిపారు. పార్టీకి చెందిన బూత్, గ్రామ, మండల, అనుబంధ కమిటీల శ్రమకు ఫలితం దక్కనుందన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు ప్రారంభించాలి

జఫర్‌గఢ్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిలిచిపోయిన ఉపాధ్యాయుల బదిలీలను వెంటనే ప్రారంభించాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాష్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ముందుగా మల్టీజోన్ 2లోని 13 జిల్లాల పంచాయతీరాజ్, జీహెచ్ ఎంల పదోన్నతులు వెంటనే చేపట్టాలన్నారు. మల్టీ జోన్ 2 పోస్టులు అనంతరం చేపడితే రాష్ట్రంలోని 1,000 పోస్టులు భర్తీ అవుతాయని, తద్వారా వచ్చే విద్యాసంవత్సరం బోధన తోపాటు పర్యవేక్షణ సజావుగా సాగే అవకాశం ఉటుందన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చేలోగా ఎలక్షన్ కమిషన్ అనుమతులు తీసుకొని వేసవిలో బదిలీలు చేపడితే విద్యా సంవత్సరం నష్ట పోకుండా ఉంటుందని తెలిపారు.

పరామర్శ

బచ్చన్నపేట: మండల కేంద్రానికి చెందిన గార్నెపల్లి నర్సయ్య మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను పలువురు నాయకులు మంగళవారం పరామర్శించారు. వైఎస్ఆర్ సీపీ నాయకుడు, ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీరాభిమాని, లింగంపల్లికి చెందిన బొడ్డు ప్రవీణ్, వాస్విక్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డిలు మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆముదాల భూపాల్‌రెడ్డి, శాంతిబాబు, రాగీరు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

సంతాపం


సరళ(ఫైల్)

మండల కేంద్రానికి చెందిన కుందారపు సరళ(47) గుండె పోటుతో మృతి చెందింది. కాగా పలువురు నాయకులు మంగళవారం గ్రామానికి చేరుకొని సంతాపం తెలిపి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలికి భర్త శ్రీనివాస్, కుమారుడు, కూతురు ఉన్నారు. పరామర్శించిన వారిలో ఎంపీటీసీలు అల్వాల రాధ ఎల్లయ్య, నల్లగోపి పుష్పబాలకిషన్‌గౌడ్, కొండి వెంకట్‌రెడ్డి, వడ్డెపల్లి మల్లారెడ్డి, గుర్రపు బాల్‌రాజు, రాపెల్లి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

జాతీయ సమైక్యతా శిబిరానికి ఎల్‌బీ విద్యార్థుల ఎంపిక

రామన్నపేట : హైదరాబాద్‌లో నిర్వహించే జాతీయ సమైక్యతా శిబిరానికి నగరంలోని లాల్‌బహదూర్ కళాశాల ఎన్‌సీసీ ఆర్మీ పదో బెటాలియన్ విద్యార్థులు 17 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డీహెచ్‌రావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు మంగళవారం శిబిరంలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు బయలుదేరినట్లు పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి ఎన్‌సీసీ కేడెట్స్, ఎయిర్ ఫోర్స్, నేవీ పాల్గొనే ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. శిబిరానికి ఎంపికైన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో కెప్టెన్ ఎం.సదానందం, సీనియర్ అండర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, జూనియర్ అండర్ ఆఫీసర్ సంతోషి, ఎన్‌సీసీ కేడెట్లు తదితరులు పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు

మడికొండ: వైశాఖ మాసం సందర్భంగా మెట్టుగుట్టపై నెలకొన్న ఆంజనేయస్వామి విగ్రహానికి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. తమలపాకులతో అర్చకుడు విష్ణువర్ధనాచారి మంత్రోచ్చరణల మధ్య వైభవంగా పూజలు నిర్వహించారు. హనుమాన్ భక్తులు అనిల్, రాజేందర్, రవి, శంకర్, కుమార్, రామకృష్ణ, హరి శంకర్, ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

'ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయం'

న్యూశాయంపేట : వరంగల్, మహబూబాబాద్ లోక్‌సభ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో వామపక్షాల మద్దతుతో పోటీచేసిన ఇండియా కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు టి.శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్యవాదులకు, మతోన్మాదులకు మధ్య జరిగినవని అన్నారు. మతం, కులం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు దండుకోవాలని చూసేవారికి ఈ ఎన్నికలు ఒక గుణపాఠం అని అన్నారు. భిక్షపతి, కరుణాకర్, శ్రీనివాస్, సదాలక్ష్మి, ఎల్లేశ్, సారంగపాణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుంతల రోడ్డుతో తప్పని తిప్పలు

- అధ్వానంగా మాదారం–ఖిలాషాపూర్ రోడ్డు


గుంతల మయమైన మాదారం-ఖిలాషాపూర్ రోడ్డు

రఘునాథపల్లి: మాదారం నుంచి ఖిలాషాపూర్ వెళ్లే మట్టి రోడ్డు గుంతలమయమై అధ్వానంగా మారింది. దీంతో ప్రజల రాకపోకలకు తిప్పలు తప్పడం లేదు. ప్రతీ ఎన్నికల సమయంలో బీటీ రోడ్డు మంజూరు చేస్తామని హామీలు ఇస్తున్న నాయకుల హామీలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. గుంతలమయమైన రోడ్డుపై ఆటోలు, బైకులు కూడా వెళ్లలేని స్థితికి రోడ్డు చేరుకుంటున్నా పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. గుంతల కారణంగా రాత్రి సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. బీటీ రోడ్డు నిర్మించి ప్రజల కష్టాలు తీరుస్తామన్న నేతల హామీలు అమలుకు నోచుకోవడం లేదు. గుంతల మయమైన రోడ్డుపై చుట్టుపక్కల గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బీటీ రోడ్డు నిర్మిస్తే ఖిలాషాపూర్, ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్, మండెలగూడెం, మేకలగట్టుకు రాకపోకలు సాగించేందుకు సౌకర్యం ఉంటుందని ప్రజలు అంటున్నారు. ఉన్నతాధికారులు, పాలకులు స్పందించి బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరుతున్నారు.

చర్య తీసుకోవాలి

జనగామ: పట్టణంతో సంబంధం లేకుండా ఎక్కడో ఉంటూ ఇక్కడ ఓటు నమోదు చేసుకొని ఓట్లు వేసిన వారిపై చర్య తీసుకోవాలని కాంగ్రెస్ యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి కోరారు. ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మంగళవారం చెప్పారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు చెందిన వారు అసెంబ్లీ ఎన్నికల నుంచి పార్లమెంట్ ఎన్నికల వరకు జనగామతో సంబంధం లేని వ్యక్తులు, ఎక్కడో నివాసముంటూ ఇక్కడ ఓటరుగా నమోదు చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొనట్లు స్పష్టం చేశారు. ఇలా పట్టణంలో అక్రమంగా ఓటరు నమోదు చేసుకొని స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో రిజర్వేషన్లను తారుమారు చేసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. తమ ఫిర్యాదుపై అధికారులు విచారణ చేపట్టి అక్రమంగా ఓటు నమోదు చేసుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మంత్రులకు ఘన స్వాగతం


డిప్యూటీ సీఎంకు స్వాగతం పలుకుతున్న నాయకులు


మంత్రి శ్రీధర్‌బాబుకు..

స్టేషన్‌ఘన్‌పూర్: భూపాలపల్లి పర్యటన ముగించుకొని హైదరాబాద్‌కు వెళ్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు మండలంలోని రాఘవాపూర్ జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు మంగళవారం సాయంత్రం ఘనస్వాగతం పలికారు. భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబుకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించారు. జై కాంగ్రెస్, జైజై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. గ్రామస్తులతో కాసేపు మాట్లాడిన వారు అనంతరం హైదరాబాద్‌కు వెళ్లారు. స్వాగతం పలికిన వారిలో పార్టీ నాయకులు కాసాని బొందయ్య, బత్తిని దశరథం, రాజు, పవన్, మహేష్‌రెడ్డి, రవి తదితరులు ఉన్నారు.

బచ్చన్నపేటలో 73.66 శాతం పోలింగ్


కేసిరెడ్డిపల్లిలో ఓటు వేసేందుకు బారులుదీరిన ఓటర్లు(ఫైల్)

బచ్చన్నపేట: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లోని 47 పోలింగ్ కేంద్రాల్లో 73.66 శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ విశాలాక్షి వెల్లడించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో మండల వ్యాప్తంగా 38,616 మంది ఓటర్లకు 32,321 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. మహిళలు 14,097 పురుషులు 14,346 మంది ఓటు వేశారని చెప్పారు.

పోలింగ్ స్టేషన్ల వారీగా పోలైన ఓట్ల వివరాలు...

సాల్వాపూర్ 1,154 మందికికి 852 ఓట్లు పోలయ్యాయి. అదే విధంగా మన్‌సాన్‌పల్లిలో 740 కి 539, పడమటికేశ్వాపూర్‌లో 1,861కి 1,341, లింగంపల్లిలో 1,830కి 1,292, కట్కూర్‌లో 2,422కి 1,748, ఆలింపూర్‌లో 1,529కి 1,129, గంగాపూర్‌లో 479కి 340, నాగిరెడ్డిపల్లిలో 1,504కి 1,097, కొన్నెలో 2,124కి 1,562, దబ్బగుంటపల్లిలో 1,004కి 692, రామచంద్రాపూర్‌లో 946కి 684, ఇటుకాలపల్లిలో 1,625కి 1,247, బచ్చన్నపేటలో 6,053కి 4,426, కొడవటూర్‌లో 1,669కి 1,397, బండనాగారంలో 1,415కి 1,006, కేసిరెడ్డిపల్లిలో 1,625కి 1,193, భోనకొల్లూర్‌లో 605కి 434 , తమ్మడపల్లిలో 1,049కి 850, చిన్నరామన్‌చర్లలో 1,414కి 1,075, గోపాల్‌నగర్‌లో 1,423కి 991, నక్కవానిగూడెంలో 713కి 562, పోచన్నపేటలో 3,332కి 2,569 నారాయణపురంలో 1,444కి 1,031 ఓట్లు పోలయినాయని ఆమె వెల్లడించారు.

ఉపాధ్యాయులపై లాఠీచార్జి అమానుషం

స్టేషన్‌ఘన్‌పూర్: ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు తమకు రావాల్సిన రెమ్యునరేషన్ అడిగితే వారిపై పోలీసులు లాఠీచార్జి చేయడం అమానుషమని పీఆర్‌టీయూ టీఎస్ ఘన్‌పూర్ మండలశాఖ అధ్యక్షుడు గీరెడ్డి ప్రమోద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. నారాయణఖేడ్‌లో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులపై పోలీసులచే లాఠీచార్జిచేయించడాన్ని తీవ్రంగా ఖండించారు. న్యాయబద్ధంగా తమకు రావాల్సిన రెమ్యునరేషన్ అడిగిన ఉపాధ్యాయులపై ఆర్‌డీఓ నిర్లక్ష్యంగా వ్యవహరించడం, పోలీసులచే లాఠీచార్జి చేయించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ఈ విషయాన్ని పీఆర్‌టీయూ ఘన్‌పూర్ మండల శాఖ తీవ్రంగా ఖండిస్తుందని, ఉపాధ్యాయులకు ఆర్‌డీఓ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

సీబీఎస్‌ఈ ఫలితాల్లో 'గీతాంజలి' విద్యార్థుల ప్రతిభ


రష్మిత

జనగామ: సోమవారం విడుదలైన సీబీఎస్‌ఈ పదో తరగతి ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని వికాస్‌నగర్ గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. 29 మంది విద్యార్థులకు 10 మంది 90 శాతం, 20 మంది 80 శాతానికి పైగా ఉత్తీర్ణత పొందారు. సీహెచ్. ధర్మతేజ 96.2 శాతంతో పాఠశాల టాపర్‌గా నిలిచాడు. అదేవిధంగా ఎం.సాత్విక్ 94 శాతం, ఎం.సాయి తిరుమలేశ్ 93.8, ఎ.వైష్ణవి 93.4, డి.ప్రశస్త 92.2, డి.వర్షిణి 92 శాతం, వి.సహస్ర 91.8, కె.సింధు 91.6, జి.అక్షిత 91.4, ఎం.రష్మిత 90.2, ఎం.సాకేత్ 90 శాతం మార్కులు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల చైర్మన్ ప్రసాదరావు, డైరెక్టర్ వివేకానంద రావు, ప్రిన్సిపాల్ శిల్ప.. విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు.

కేంద్ర సాయుధ బలగాలకు వీడ్కోలు


సీఆర్‌పీఎఫ్ అధికారిని సత్కరిస్తున్న ఎస్సై నరేశ్

రఘునాథపల్లి: లోక్‌సభ ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి తిరిగి వెస్ట్‌బెంగాల్ వెళ్తున్న కేంద్ర సాయుధ బలగాలను మండల కేంద్రంలో మంగళవారం రఘునాథపల్లి పోలీసులు వీడ్కోలు పలికారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా బందోబస్తు విధులు నిర్వహించిన సీఆర్‌పీఎఫ్ 59 బెటాలియన్ అధికారులను ఎస్సై దూదిమెట్ల నరేశ్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నెలరోజుల పాటు మండలంలో నిబద్ధతతో విధులు నిర్వహించిన సీఆర్‌పీఎఫ్ ఫోర్స్‌ను అభినందించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నివాళి



రఘునాథపల్లి: మండలంలోని జాఫర్‌గూడెంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బద్దుల ఎల్లయ్య (61) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, కాంగ్రెస్ నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రోదిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కావటి భాస్కర్‌యాదవ్, ఎదునూరి గట్టేశం, కర్ర అశోక్ తదితరులు ఉన్నారు.

హనుమాన్ భక్తులకు అన్నప్రసాద వితరణ


అన్నదానం చేస్తున్న శ్రీధర్‌రావు

చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామంలో మంగళవారం హనుమాన్ భక్తులకు చిల్పూరు ఆలయ శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు–కిరణ్మయి దంపతులు మంగళవారం వారి నివాసంలో అన్నప్రసాద వితరణ చేశారు. ముందుగా గురుస్వామి వెంకటస్వామి సమక్షంలో హనుమాన్ పూజలు చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, రత్నకర్‌రెడ్డి, కుంచాల సంపత్‌రాజు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం


దేవరుప్పుల: ఆర్థికసాయం చేస్తున్న యువకులు


బచ్చన్నపేట: ఆర్థికసాయం అందజేస్తున్న శివకుమార్‌గౌడ్

దేవరుప్పుల: మండలంలోని సీర్మాలలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మేడ వెంకటేష్ కుటుంసభ్యులకు గ్రామ యువకులు కలిసి రూ.27,500 డిపాజిట్ పత్రాన్ని అందజేసి ఓదార్చారు. అందరితో అన్యోన్యంగా ఉండే వెంకటేష్ అకాల మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. వల్లకొండ వినయ్, ఎడ్ల నాగరాజు,మారబోయిన కృష్ణ, కాడబోయిన రాజు, సొప్పరి మహేందర్, జిల్లెల ప్రవీణ్, ఇంటి పృథ్వీరాజ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడటు మేడ విద్యాసాగర్, రామచంద్రు, మైసయ్య తదితరులు ఉన్నారు.

కొన్నెలో..

బచ్చన్నపేట: మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన యాట వెంకటయ్య మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులకు సామాజిక సేవాకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ మంగళవారం పరామర్శించి రూ.5వేల సాయం అందజేశారు. నాయకులు వడ్ల నర్సయ్య, భిక్షపతి, బాలరాజు, సత్తయ్య, వెంకటయ్య, రవి, కనుకయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రజల చూపు అభివృద్ధి వైపు


మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

బచ్చన్నపేట: ప్రజలు అభివృద్ధివైపు చూస్తున్నారని బండనాగారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇప్ప శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో విసిగి వేసారి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలనను ఆదరిస్తున్నారని చెప్పారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే ప్రజలకు అధిక ఓట్లు వేశారని అన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేస్తూ ఆగస్టు 15వ తేదీ లోపు రైతులకు రూ. 2 లక్షల పంట రుణాలను సీఎం రేవంత్‌రెడ్డి మాఫీ చేయనున్నారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు చిలుక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సెల్వరాజ్ మృతి కార్మిక ఉద్యమాలకు లోటు

న్యూశాయంపేట : తమిళనాడులోని నాగపట్టిణం పార్లమెంట్ సభ్యుడు సెల్వరాజ్ మృతి కార్మిక, కర్షక ఉద్యమాలకు తీరనిలోటని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు టి.వెంకట్రాములు అన్నారు. నాలుగుసార్లు ఎంపీగా ఎన్నికై పార్లమెంట్‌లో రైతు, కూలీల అన్ని వర్గాల ప్రజల వాణిని వినిపించిన నిస్వార్థ ప్రజానాయకుడన్నారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రేపు రథోత్సవం

వరంగల్ చౌరస్తా : భద్రకాళీ, భద్రేశ్వరుల కల్యాణ మహోత్సవంలో భాగంగా ఈనెల 16న పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రథోత్సవం, కంకుమార్చన, మహాన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు, నగర మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు తెలిపారు. మంగళవారం వరంగల్ ఆర్ఎస్‌టీ రోడ్డులోని పట్టణ ఆర్యవైశ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్యులతోపాటు ఇతర వర్గాల ప్రజలు కార్యక్రమంలో పెద్దఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కార్యక్రమ కన్వీనర్లు తోనుపునూరి వీరన్న, మల్యాల వీర మల్లయ్య, అయిత గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్‌కుమార్‌కు సన్మానం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని హిస్టరీ అండ్ మాస్టర్ ఆఫ్ టూరిజం విభాగం ఇన్‌చార్జ్ అధిపతిగా బాధ్యతలు స్వీకరించిన కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్‌ను కేయూ అధ్యాపకుల సంఘం సన్మానించింది. శాలువా కప్పి మొక్కను అందజేశారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోథ్, ఉపాధ్యక్షుడు డాక్టర్ టి నాగయ్య, బాధ్యులు గడ్డం కృష్ణ,మధుకర్‌రావు, మధుశ్రీ, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

నాణ్యతాలోపంతో డ్రెయినేజీ నిర్మాణం


ఒకవైపు కూలిన డ్రెయినేజీ

చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామంలోని ప్రధారోడ్డులో డ్రెయినేజీ లేక మురుగునీరు రోడ్డుపై పారుతుండటంతో ప్రజలు, వాహనదారుల ఇబ్బంది పడేవారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని మండల పరిషత్ ద్వారా రూ. 4 లక్షల నిధులతో డ్రెయినేజీ నిర్మాణానికి అనుమతి లభించింది. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నాణ్యతాలోపంతో పనులు చేపట్టగా అడ్డు కోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో అలాగే నిర్మాణం చేశారు. దీంతో డ్రెయినేజీ సమస్య తీరిందని ప్రజలు అనుకుంటుండగానే ఇటీవల కురిసిన వర్షానికి కొంతమేర కాల్వ కూలిపోగా గుట్టుచప్పుడు కాకుండా కట్టించారు. కాగా, ఆదివారం కురిసిన వర్షానికి మరో చోట డ్రెయినేజీ కూలింది. నాణ్యతాప్రమాణాలు పాటించకుండా పనులు చేస్తున్నా అధికారులు పట్టించుకోలేదని ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు స్పందించి నాణ్యతతో కూడిన కాల్వ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

వైభవంగా అష్టదళ పాద పద్మారాధన


పూజలో పాల్గొన్న భక్తులు

చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం భక్తుల జనసందోహం నడుమ బంగారు పుష్పాలతో అష్టదళ పాద పద్మారాధన పూజ వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో 108 బంగారు పుష్పాలు, వెండి పాదపద్మాలతో స్వామి వారికి అర్చకులు రవీందర్ శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు పూజలు చేశారు. సిబ్బంది రమేశ్, వీరన్న, లక్ష్మి, మల్లికార్జున్, వసంత, స్వరూప, కృష్ణ, మహేష్, హరిశంకర్, రాజేష్, విశాల్, శేఖర్, అజయ్, రాములు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయస్వామికి విశేష పూజలు

హన్మకొండ అర్బన్ : పద్మాక్షికాలనీలోని హనుమద్గిరి ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం స్వామివారికి పంచామృత అభిషేకం, చందన సేవ, 51 కిలోల మార్యాడి శనిగలతో అలంకరించినట్లు దేవాలయ అర్చకులు ఆరుట్ల రామాచారి తెలిపారు. అనంతరం భజన కార్యక్రమం నిర్వహించి, ఆంజనేయ స్వాములు, భక్తులకు అన్నదానం చేపట్టినట్లు పేర్కొన్నారు. దేవాలయ కమిటీ సభ్యులు గందె కృష్ణ, కనుకుంట్ల రవికుమార్, కరు దశరథ్‌కుమార్, మాదాసు మొగిలయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో ఐరన్ రెడీమేడ్ ఇళ్ల విస్తరణ


ధర్మాపురంలో నిర్మించిన ఐరన్ రెడీమేడ్ ఇల్లు

దేవరుప్పుల: దినదినం ఇళ్ల నిర్మాణాలకు కావాల్సిన సామగ్రి ధరలు ఆకాశాన్ని అంటడంతో నిలువనీడలేని పేదలు తక్కువ ధరతో ఐరన్ రెడీమేడ్ ఇళ్ల నిర్మాణాలపై ఆసక్తి కనబరుస్తున్నారు. మండలంలోని కోలుకొండలో ఇప్పటికే దుకాణ సముదాయాలు రెడీమేడ్‌తో ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ధర్మాపురంలో చిత్తలూరి రజనీకుమార్ అనే వ్యక్తి రెండు గదులు వేద్దామన్నా సుమారు రూ.10 లక్షల మించి ఖర్చు వస్తుందని, కేవలం రూ.4.50 లక్షలతో అదే రెండు గదుల వైశాల్యం కలిగిన ఐరన్ ఇల్లు ఏర్పాటు చేసుకున్నారు. ఈ రెడీమేడ్ ఇల్లు 25 ఏళ్ల కాలపరిమితి కలిగి ఉంటుందని పేర్కొన్నారు.